క్లుప్తంగా

నాలుగు నామినేషన్లు

ఆత్మకూరు: శ్రీశైలం నియోజకవర్గ శాసనసభ స్థానానికి జరుగుతున్న నామినేషన్ ప్రక్రియలో సోమవారం బీఎస్పీ తరఫున పల్లె చంద్రశేఖర్, టీడీపీ అభ్యర్థి బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తరఫున కరిముల్లా రెండో నామినేషన్‌ను దాఖలు చేసినట్లు ఆర్వో సుధారాణి తెలిపారు. సోషియల్ డెమోక్రసీ పార్టీ ఆఫ్ ఇండియా తరఫున మహ్మద్ యూనుస్, జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ తరఫున రెండో నామినేషన్‌ను అభ్యర్థి చింతా నాగేశ్వరరావు స్వయంగా నామినేషన్ వేసినట్లు చెప్పారు.

వైఎస్సార్‌సీపీతోనే పేదలకు మేలు



ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్మన్

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు మేలు జరిగిందని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని సీఎస్ఐ పాలెంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఒంటరిగా పోరాడుతున్న జగనన్నకు ప్రతి ఒక్కరం అండగా నిలిచి పెత్తందారులను తరిమికొడదామన్నారు. ప్రచారంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మన్సూర్, కౌన్సిలర్లు సురేష్, రవూఫ్, లాలు, కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అబుబక్కర్, జబ్బార్, ఉపేంద్రారెడ్డి, లక్ష్మిరెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

పాములపాడు: మండలంలోని జూటూరు గ్రామంలో సోమవారం జంబులమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట ఘనంగా నిర్వహించారు. సర్పంచు నాయిని సావిత్రమ్మ, వైఎస్ఆర్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు విజయసింహారెడ్డి, నాయకులు అమ్మవారిని దర్శించుకున్నారు.

చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి



బి.కోడూరులో పర్యటిస్తున్న శిల్పా కార్తీక్‌రెడ్డి

మహానంది: ముఖ్యమంత్రి సీఎం జగన్‌మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పేదలు, రైతులకు చేసిన మంచి పనులను ప్రజలకు వివరించాలని వైఎస్సార్‌సీపీ నేత శిల్పా కార్తీక్‌రెడ్డి అన్నారు. బండిఆత్మకూరు మండలం బి.కోడూరు, సంతజూటూరు, మహానంది మండలంలోని మహానంది, తిమ్మాపురం, బుక్కాపురం, తమ్మడపల్లె గ్రామాల్లో సోమవారం పర్యటించి నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ కేవీఆర్ మహేశ్వరరెడ్డి, కొమ్మా మహేశ్వరరెడ్డి, బారెడ్డి శ్రీనివాసరెడ్డి, ముడిమెల పుల్లారెడ్డి, కుంచపు శ్రీనివాసులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా ప్రచారం

మహానంది: మహానంది, బండిఆత్మకూరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది. ఆయా గ్రామాల్లో గాజులపల్లె కిట్టు, కొండా మధుసూధన్‌రెడ్డి, ఒంటెద్దు వీరారెడ్డి, సొసైటీ చైర్మన్ పగడాల నాగరాజు బండిరమణయ్య, బండి శ్రీనివాసులు, మైనార్టీ నేత షరీఫ్, ఎంపీటీసీ రాఘవేంద్ర, కందుల రఘురామిరెడ్డి, కుంచపు శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు.

కారు పార్కింగ్ విషయంలో గొడవ .. వ్యక్తి మృతి

మిడుతూరు: మండలపరిధిలోని నాగలూటి గ్రామంలో కారు పార్కింగ్ విషయంలో గొడవపడిన ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్ఐ జగన్ మోహన్ సోమవారం తెలిపారు. నాగలూటి గ్రామానికి చెందిన కట్టుబడి క్రిష్ణ (58), తమ్ముని కుమారుడు కట్టుబడి చంద్రబాబు మధ్య కారు పార్కింగ్ చేసే విషయంలో ఆదివారం సాయంత్రం వాగ్వాదం చోటుచేసుకుంది. చంద్రబాబు కారును పార్కింగ్ చేయవద్దని, కట్టుబడి చంద్రబాబును కట్టెతో కొట్టాడు.. మరో సారి కొట్టేందుకు వెళ్లగా చంద్రబాబు కట్టెను గట్టిగా పట్టుకొని లాగగా క్రిష్ణ వెనక్కు పడటంతో తలకు తీవ్ర గాయమై అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుని భార్య రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

తమిళనాడులో అభిషేకానికి మహానంది జలం

మహానంది: తమిళనాడులోని సుప్రసిద్ధ క్షేత్రమైన పళని సుబ్రహ్మణ్యస్వామి ఆలయ అర్చకులు, సేవకులు సుమారు 50 మంది సోమవారం రాత్రి మహానందికి వచ్చారు. ఈ మేరకు దురైరాజ్, రాజన్, మురుగేసన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం పళని సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి జరిగే అభిషేకానికిమహానందిలోని రుద్రగుండం కోనేరు నుంచి కలశాల్లో గంగాజలాన్ని తీసుకెళ్లారు.

‘పది’ ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల ప్రభంజనం

- మెరిసిన పేదింటి విద్యా కుసుమాలు
- నందికొట్కూరు మండలంలో వంద శాతం ఉత్తీర్ణత
- మిడుతూరు ఆదర్శ పాఠశాలలో శ్రావ్యశ్రీకి 591మార్కులు





బి.భార్గవి (563), షేక్ షహనాజ్(525), హరిత (563), సోని (582), భరత్(580), మదిహా ఫర్హానా (579), అరీఫ్ (576), మహేష్ (575), కె.వర్షిణి (564)

నందికొట్కూరు: పదోతరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ సుభాన్ తెలిపారు. సోమవారం వెలువడిన పదో తరగతి ఫలితాల్లో పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సుసన్న జాయ్-582 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలువగా, నక్క కీర్తన-569 సాధించింది. జెడ్పీ హైస్కూల్(కోట)కు చెందిన షేక్ షహనాజ్-525 సాధించాడు. విజయవాణి ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌లో కే. సాజిదా, ఎస్. మిస్బాబీ, సెయింట్ మేరీస్ ఇంగ్లిషు మీడియం హైస్కూల్‌కు చెందిన షేక్ సన-591 మార్కులు సాధించారు.

నందికొట్కూరు రూరల్ : మండల పరిధిలోని బిజినవేముల జెడ్పీ హైస్కూల్‌కు చెందిన కె. హరిత 600 మార్కులకు గాను 563 మార్కులు సాధించింది.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయకేతనం

మిడుతూరు: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనపరచనిట్లు ప్రిన్సిపల్ సలీం బాష సోమవారం తెలిపారు. ఆదర్శ పాఠశాలలో శ్రావ్యశ్రీ 591 మార్కులు, సోనీ 582 మార్కులు, భరత్ 580 మార్కులు సాధించినట్లు వెల్లడించారు. 93 మంది విద్యార్థులకు 81 మంది ఉత్తీర్ణులయ్యారని(87 శాతం), 21 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు.

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ..

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 77 మంది విద్యార్థులకు 43 మంది విద్యార్థులు (55.84) శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల హెచ్ఎం సాయితిమ్మయ్య తెలిపారు. మహేష్ 575 సాధించాడు. కడుమూరు హైస్కూల్‌లో 63 మంది విద్యార్థులకు 44 మంది ఉత్తీర్ణులవ్వగా.. మదిహా ఫర్హానా 579, ఆరిఫ్ 576 మార్కులు సాధించారు. కలమందలపాడు పాఠశాలలో 17 మంది విద్యార్థులకు 12 మంది ఉత్తీర్ణులైనట్లు (71 శాతం), చౌట్కూరు జెడ్పీ పాఠశాలలో 35 మంది విద్యార్థులకు 25 మంది విద్యార్థులు (71.43) శాతం, దేవనూరు జెడ్పీ పాఠశాలలో 11 మంది విద్యార్థులకు 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత (72.73) శాతం, దేవనూరు ఉర్దూ పాఠశాలలో 8 మంది విద్యార్థులకు 5 మంది (62.50) ఉత్తీర్ణత సాధించారు. కస్తూర్బా బాలికల విద్యాలయంలో 38 మంది విద్యార్థినులకు 31 మంది విద్యార్థినులు ఉత్తీర్ణులైనట్లు ఎస్ఓ విజయలక్ష్మి తెలిపారు.

ప్రైవేటుకు దీటుగా ఫలితాలు

కొత్తపల్లి: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లకు దీటుగా పది ఫలితాల్లో మార్కులు సాధించారు. మండలంలో 7 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలు, ఓ ప్రైవేటు పాఠశాల ఉన్నాయి. అందులో మొత్తం 295 మంది విద్యార్థులు పది పరీక్షలు రాయగా 207 మంది ఉత్తీర్ణులై 70 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో దుద్యాల జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె.వర్షిణీ 564 మార్కులు, కొత్తపల్లి జెడ్పీ హైస్కూల్ బోయ భార్గవి 563, శివపురం హైస్కూల్ డి. సుధామణి 557, దుద్యాల హైస్కూల్‌కు చెందిన వై.ప్రణీతరెడ్డి 553 మార్కులు సాధించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఫలితాలు



నస్రాసుల్తానా (573)

జూపాడుబంగ్లా: పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో మోడల్ పాఠశాల విద్యార్థులతో పాటు కస్తూర్బా, గురుకుల, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారని ఎంఈఓ చిన్నమద్దిలేటి తెలిపారు. మోడల్ పాఠశాలలో 86 మందికి గాను 85 మంది ఉత్తీర్ణత సాధించగా సుప్రజ 587, మోక్షితగౌడు 586, నస్రా సుల్తానా 573 మార్కులు సాధించారు. గురుకుల పాఠశాలలో 65మందికిగాను 61మంది ఉత్తీర్ణత సాధించగా తరుణ్ 530, క్రీస్తురాజు 530 మార్కులు, కస్తూర్బా పాఠశాలలో 36 మందికి గాను 32మంది ఉత్తీర్ణత సాధించారు. జూపాడుబంగ్లా ఉన్నత పాఠశాలలో 102 మందికి గాను 73మంది ఉత్తీర్ణత సాధించారు. మండ్లెం జడ్పీహెచ్ఎస్ లో 31మందికి 22 మంది, తరిగోపులలో 32 మందికి 21 మంది, పారుమంచాలలో 48మందికి 41మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ వెల్లడించారు.

మండల టాపర్లు.. ఆదర్శ పాఠశాల విద్యార్థులు

పగిద్యాల: పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. గుంపుల యశ్వంత్(577) సి. శోభారాణి(568), షేక్ సమ్రీన్(561) ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు 20 మంది ఉన్నారని ప్రిన్సిపాల్ సుజన తెలిపారు. అలాగే అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో 78 మంది విద్యార్థులకు 77 మంది పాసై 98.72 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ రమణమ్మ తెలిపారు. వై. కీర్తి(557), కే. పూజిత(536), జి. పుష్పావతి(532) మార్కులు సాధించారు. పాత ముచ్చుమర్రి, పగిద్యాల, నెహ్రూనగర్, పడమర ప్రాతకోట జెడ్పీ పాఠశాలల్లో బాలుర కంటే బాలికలే 500 మార్కులకు సాధించిన వారిలో ఉన్నారు. బి. దివీషా(529), వై. జ్యోతి(511), టి. కౌసల్య(509), శివకుమార్(514), వెంకటలక్ష్మీ(505, కే, రాఘవి(552), కే. విజయపాలన(550), బి. పావని(548), ఏ. నేహా(534), డి. ప్రగతి (507) మార్కులతో తమ ప్రతిభను చాటుకున్నారు.

పాములపాడులో 78 శాతం ఉత్తీర్ణత

పాములపాడు: మండలంలోని 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 78 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ బాలాజీనాయక్ తెలిపారు. ఏపీ మోడల్ స్కూలలో 90మందికి గాను 89 మంది ఉత్తీర్ణత సాధించగా విద్యార్థి వరుణ్ 583 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. లింగాల జెడ్పీహెచ్ పాఠశాలలో 24 మందికి గాను 12 మంది, పాములపాడు ఏఎస్ఆర్ జెడ్పీహెచ్ఎస్‌లో 122 మందికి గాను 88మంది ఉతీర్ణత సాధించారు. ఉదయ్ కిరణ్ 556 మార్కులు సాధించాడు. తుమ్మలూరు జెడ్పీహెచ్ఎస్‌లో 41 మందికి గాను 26 మంది, వానాల జెడ్పీహెచ్ స్కూలులో 13 మందికి గాను 11 మంది, వేంపెంట జెడ్పీహెచ్ఎస్‌లో 51 మందికి గాను 40 మంది ఉత్తీర్ణత సాధించగా 551 మార్కులతో అభిలాష్ స్కూలు టాపర్‌గా నిలిచాడు. మిట్టకందాల జెడ్పీహెచ్ఎస్‌లో 25మందికి గాను 18మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయలో 35 మందికి గాను 29 మంది ఉత్తీర్ణత సాధించారు. కాగా 521 మార్కులతో కీర్తన టాపర్‌గా నిలిచింది.

కస్తూర్బా విద్యాలయంలో వంద శాతం ఉత్తీర్ణత



అధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న కేజీబీవీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు

ఆత్మకూరు: మండలంలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పదో తరగతి ఫలితాల్లో 71 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ జానకీరామ్ తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో 37 మందికి గానూ 37 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణులు కాగా, ఈ పాఠశాలలో చిమ్మి హంసిక అనే విద్యార్థిని 569 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలలో జాస్మిన్ 544 మార్కులు, మౌనిక 534 మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్యామల తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 169 మంది విద్యార్థులకు గానూ 97 మంది, జిల్లా పరిషత్ ఉర్దూ స్కూల్‌లో 57 మందికి గానూ 50, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో 112 మందికి గాను 93 మంది, జిల్లా పరిషత్ హైస్కూల్ కరివేనలో 33 మందికి గానూ 22 మంది, కురుకుంద జెడ్పీ పాఠశాలలో 35 మందికి గానూ 23 మంది, జిల్లా పరిషత్ హైస్కూల్ వెంకటాపురంలో 91 మందికి గానూ 63 మంది, ఆత్మకూరు కేజీబీవీలో 37 మందికి గానూ 37 మంది ఉత్తీర్ణులయ్యారు. ఏపీటీడబ్ల్యూఆర్ఎస్ బైర్లూటీ పాఠశాలలో 19 మందికి గానూ 14 మంది, ఆశ్రమ పాఠశాల కొట్టాల చెరువులో 9 మందికి గానూ ఆరుగురు పాసయ్యారు.

పదిలో సత్తా చాటిన విద్యార్థినులు

మహానంది: మండలంలోని ఏపీ మోడల్ స్కూల్‌లో 97 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 91 మంది ఉత్తీర్ణులైనట్లు ప్రిన్సిపాల్ లక్ష్మణరావు తెలిపారు. తిమ్మాపురం కస్తూర్బా పాఠశాలలో 38 మంది పరీక్షలు రాయగా 37 మంది పాసయినట్లు ప్రిన్సిపాల్ హర్షిత చెప్పారు. తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో 70 మందికి 57 మంది, గోపవరం జిల్లా పరిషత్ పాఠశాలలో 97 మందికి 68, గాజులపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో 86 మంది పరీక్షలు రాయగా 66 మంది ఉత్తీర్ణులయినట్లు ఎంఈఓ రామసుబ్బయ్య తెలిపారు. మండల కేంద్రమైన ఎం.తిమ్మాపురంలోని మోడల్ స్కూల్‌లో చదువుతున్న వహిదా 578 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. లలిత 574 మార్కులు, హిమసాయి 551 మార్కులు సాధించింది.



చిమ్మి హంసిక (569)



వహిదా (578),లలిత (574), పెనుగొండ కార్తీక్ (574)

పదిలో ఉత్తమ ఫలితాలు

బండిఆత్మకూరు మండలంలో పది పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఎంఈఓలు మోహన్‌రెడ్డి, యశోధ తెలిపారు. బండిఆత్మకూరు జిల్లా పరిషత్ పాఠశాలలో వి.వెంకటేశ్వర్లు 574, ఏపీ మోడల్ స్కూల్‌లో పి.కార్తీక్ 574, లింగాపురం జెడ్పీ స్కూల్‌లో నాగార్జున సాయి 533, కస్తూర్బా పాఠశాలలో బి.శిల్ప 527 మార్కులు సాధించినట్లు చెప్పారు. కస్తూర్బా పాఠశాలలో 35 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 31 మంది ఉత్తీర్ణులయినట్లు ప్రిన్సిపాల్ దాక్షాయని తెలిపారు. లింగాపురం జెడ్పీ పాఠశాలలో 20 మందికి పది మంది, శింగవరంలో 16 మందికి 15 మంది, యర్రగుంట్లలో 25 మందికి 21, సంతజూటూరులో 30 మందికి 25 మంది, నారాయణపురంలో 35 మందికి 29 మంది, ఈర్నపాడులో 47 మందికి 40 మంది, బండిఆత్మకూర్ జెడ్పీ పాఠశాలలో 85 మందికి 78 మంది, మోడల్ స్కూల్‌లో 94 మందికి 88 మంది ఉత్తీర్ణులయ్యారని చెప్పారు.

ప్రతిభచాటిన సున్నిపెంట విద్యార్థులు

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం మండలంలోని సున్నిపెంటలో 10వ తరగతి విద్యార్థిలు తమ ప్రతిభను కనబరిచారు. మహాత్మాజ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచారు. ఎస్.అనిల్‌కుమార్ 588, బి.వెంకటరాముడు 580, సిహెచ్.వి.గణేష్ 576 మార్కులు సాధించారు. మొత్తం 155 మంది విద్యార్థులలో 154మంది ఉత్తీర్ణత సాధించారు. గిరిజన గురుకుల ప్రతిభాపాఠశాలలో 44 మంది పాసై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కె.అంజిబాబునాయక్ 574, ఎం.వీరేంద్రనాయక్ 572, ఆర్.అరవింద్‌నాయక్ 563మార్కులు సాధించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో 55 మందికి గాను 52 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. వారిలో ఎస్.రాంచరణ్ నాయక్ 531, బి.శ్రీకాంత్ నాయక్ 509, ఎం.చైతన్య నాయక్ 501 మార్కులు సాధించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 56శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్‌కె.అష్రఫ్ అలీ 551మార్కులు, డి.హాసన్ 549 మార్కులు, ఎస్.రాఘవి 548మార్కులు సాధించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ




శ్రీజా (572), ప్రవంతి (564)

వెలుగోడు: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థి కొండా సాయి చరణ్ 593 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచడని ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. అలాగే విద్యార్థిని భాష్యం శ్రీజా 572 కే. ప్రవంతి 564 మార్కులతో ద్వితీయ, తృతీయ స్థానాలోల్ నిలిచారు. మోడల్ స్కూల్లో 90 మంది పరీక్షలు రాయగా 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ నళిని తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో 34 మంది పరీక్షలు రాయగా 26 మంది పాసై, 76 శాతం ఉత్తీర్ణత సాధించారు. వెలుగోడు జెడ్పీ హైస్కూల్‌లో 237 మంది పరీక్షలకు హాజరు కాగా 171 మంది ఉత్తీర్ణత సాధించారు. షేక్ సానియా 550 మార్కులు, షేక్ నజియా 546 మార్కులు సాధించారు. వేల్పనూరు జెడ్పీ హైస్కూల్‌లో 72 మంది పరీక్షలు రాయగా 58 మంది ఉత్తీర్ణత సాధించగా.. కోనేటి మధుసాగర్ 541 మార్కులు, రొద్ద సుమంత్ 531 మార్కులు తెచ్చుకున్నారు. రేగడగూడురు జిల్లా పరిషత్ స్కూల్‌లో 43 మంది పరీక్షలు రాయగా 38 మంది ఉత్తీర్ణత సాధించారు. 88.4 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం ఎస్ఎండీ షఫీ తెలిపారు. ఎస్ఎండీ హబీబ్ 527 మార్కులు, డి.తస్లీమా 517 మార్కులు సాధించారు.

ఆర్థిక సమానత్వమే సీఎం జగన్ లక్ష్యం

- ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి
- శ్రీశైలం, సున్నిపెంట,లింగాలగట్టు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం



మానసిక వికలాంగుడు విష్ణేష్ కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న శిల్పా చక్రపాణిరెడ్డి, బుడ్డా శేషిరెడ్డి

శ్రీశైలంప్రాజెక్ట్: రాష్ట్రంలో ఆర్థిక సమానత్వాన్ని తీసుకువచ్చే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు చేరుస్తున్నారని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం సున్నిపెంటలోని లంబాడి కాలనీలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషిరెడ్డితో కలసి గడప గడపకు తిరిగారు. వారు మాట్లాడుతూ పేదవాడి సంక్షేమమే పరమావధిగా జగనన్న ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఎన్నికలలో ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ‘ఫ్యాను’ గుర్తుకు ఓటు వేసి మళ్లీ రాష్ట్రంలో ప్రజా పరిపాలనను ఏర్పాటు చేసేందుకు సహకరించాలని కోరారు. లంబాడి కాలనీలో పక్షవాతంతో మంచం పట్టిన ముధావత్ పర్వతాలు నాయక్ కుటుంబాన్ని, పుట్టుకతోనే 90శాతం మానసిక వైకల్యం కలిగిన విష్ణేష్ తల్లిదండ్రులు గోపి, శారదలను పరామర్శించారు. మళ్లీ జగనన్న ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రభుత్వ పరంగా వారి కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, నాయకులు భద్రూనాయక్, వంగా రాజేంద్రరెడ్డి, లంకల రమేష్‌రెడ్డి, భరత్‌రెడ్డి, గఫార్, అన్నదానం మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మా జీవితాలు మారాయి.. జగనన్నకే ఓటేస్తాం

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక తమ బ్రతుకుల్లో మార్పులు వచ్చాయని లింగాలగట్టుకు చెందిన మత్స్యకార సంఘం నాయకులు మీనిగ చెన్నయ్య, కొండబాబు సోమవారం ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డిలకు వివరించారు. నదిలో చేపలు పట్టుకునేందుకు లైసెన్స్‌లు వచ్చాయని, మత్స్యకార పెన్షన్లు మంజూరయ్యాయని వివరించారు. జననేత జగనన్నకే ఓటేస్తామని, జగనన్న మత్స్యకారులకు ప్రవేశపెట్టిన పథకాల వలన మూడుపూటలా తిండితింటూ గర్వంగా బతుకుతున్నామని తెలిపారు. శ్రీశైలం మండలంలోని లింగాలగట్టులో ఈ ఎన్నికల్లో ఓట్లన్నీ వైఎస్సార్‌సీపీకే పడుతాయని కొండబాబు, ముడి శ్రీను, కె.మల్లికార్జున, సోమేష్, కోదండం, జగ్గారావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముడి మల్లి, సీహెచ్ సత్యనారాయణ, కె.రమణ, జె.శేఖర్, ఎస్.దేవుడు, డి.విజయ్, హైకోర్టు అడ్వకేట్ డి.కాశీరావ్ ఉన్నారు.

దుకాణదారుల సమస్యలు పరిష్కరిస్తాం

శ్రీశైలంలో ఎన్నో ఏళ్లుగా దుకాణాలు నడుపుకుంటున్న వారికి ప్రయోజనం చేకూర్చే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శిల్పా అన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక శ్రీశైలంలోని లలితాంబికా దుకాణదారుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి బహిరంగ వేలం ద్వారా కాకుండా అంతర్గత వేలంతో వారికి లబ్ధి చేకూర్చామన్నారు. అయినప్పటికీ విశాల వంతమైన రోడ్లు లేకపోవడం వలన కొందరు దుకాణదారులకు వ్యాపారాలు జరగడం లేదన్నారు. మళ్లీ మన ప్రభుత్వం ఏర్పడగానే వారి సమస్యలు పూర్తిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బుడ్డా శేషిరెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా శ్రీశైలం షాప్ ఓనర్లు తమ కుటుంబం వెంటే ఉన్నారని, తన సోదరుడు బుడ్డా రాజశేఖరరెడ్డి వారి సమస్యలు తీర్చకపోగా, వారి నుంచి రు.10లక్షలు వసూలు చేసి టీడీపీకి పార్టీఫండ్‌గా చంద్రబాబుకు ఇచ్చాడని ఆరోపించారు.

సంక్షేమ ప్రదాతను మరోసారి ఆశీర్వదించండి

శ్రీశైలంటెంపుల్: అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలను అందించిన సంక్షేమ ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి కోరారు. సోమవారం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడ్డా శేషారెడ్డితో కలసి శ్రీశైలంలోని కొత్తపేట, ఎస్సీకాలనీ, వడ్డీ కాలనీ, అన్నదానం వెనుకలైన్ తదితర ప్రాంతాలలో ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజలను పలకరిస్తూ.. సంక్షేమ పథకాలు మీకు అందాయా అని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎంఏ.రజాక్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వట్టి వెంకటరెడ్డి, మండల ఇన్‌చార్జ్ భరత్‌రెడ్డి, టీఎండి.రఫి, విష్ణు, పాపారావు, అనిల్‌కుమార్‌రెడ్డి, సవమ్మ, కోటమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

బుడ్డా రాజశేఖరరెడ్డి సీజనల్ పొలిటీషియన్



సమావేశంలో మాట్లాడుతున్న అహ్మద్‌హుస్సేన్

వెలుగోడు: టీడీపీ నేత, మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి సీజనల్ పొలిటీషియన్ అని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మైనారిటీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మోమిన్ అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఆయన ప్రజలకు కనిపిస్తారని, ఆ తరువాత ఎక్కడుంటారో తెలియదని ఎద్దేవా చేశారు. సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ అబ్జర్వర్ హబీబుల్లా, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు యూనిస్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.

బుడ్డా స్వతహాగా రాజకీయాలు చేయలేదు

మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి స్వతహాగా రాజకీయాలు చేయలేదని అహ్మద్‌హుస్సేన్ ఆరోపించారు. నాలుగున్నరేళ్లుగా ఆయన బయటకు రాలేదని, ఎన్నికలు రావడంతో ఆరు నెలల క్రితం నుంచి కార్యక్రమాలు మొదలుపెట్టారన్నారు. ఇప్పటి దాకా శ్రీశైలం నియోజకవర్గంలో టీడీపీ కార్యకలాపాలు తాను చేశానని, ఆ పార్టీలో కష్టపడే వారికి గుర్తింపు లేదన్నారు. గతంలో భూమా నాగిరెడ్డిని రాజకీయంగా వాడుకున్న బుడ్డా రాజశేఖరరెడ్డి, ఇప్పుడు బీసీ జనార్దన్‌రెడ్డి చాటున రాజకీయాలు చేస్తున్నారన్నారు. గతంలో నారా లోకేష్ నియోజకవర్గానికి వస్తే ఏరాసు ప్రతాపరెడ్డి ఫొటోలతో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను బుడ్డా తన అనుచరులతో చింపివేయించాడన్నారు. ఇదే ఏరాసు ప్రతాపరెడ్డి ఇప్పుడు బుడ్డాతో కలిసి తిరగడం సిగ్గుచేటన్నారు. శిల్పా చక్రపాణిరెడ్డి నేను మంచి చేస్తే నాకు ఓటు వేయాలని శిల్పా అడుగుతున్నారని, ఇలా ఓట్లు అడిగే దమ్ము, ధైర్యం బుడ్డాకు ఉందా అని ప్రశ్నించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు నియోజకవర్గంలో 50 వేల మెజారిటీ తగ్గకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ హిందూ, ముస్లింలను చీల్చి రాజకీయం చేస్తున్నారని ఇది సరైంది కాదని అహ్మద్‌హుస్సేన్ అన్నారు. అందరూ కలిసి మెలసిగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమన్నారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గుండ్రెడ్డి రాఘవరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ వేల్పుల జయపాల్, నియోజకవర్గ జేసీఎస్ ఇన్‌చార్జ్ దేశం తిరుపంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడెంలో ఒకే ఒక్కడు

మహానంది: అడవి మాత్రమే తెలిసిన ఆ తల్లిదండ్రులు తమ పిల్లోడిని అడవి బాట పట్టించకుండా విద్యాబాట పట్టించారు. బండిఆత్మకూరు మండలంలోని నెమళ్లకుంట చెంచుగూడెంకు చెందిన నందలయ్య, వెంకటమ్మ దంపతులు తమ కుమారుడు ఈదన్నను మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో చేర్పించగా.. కష్టపడి చదివి పదో తరగతి పాసయ్యాడు. ఈ గూడెం నుంచి ఇప్పటి వరకు పదో తరగతి ఎవరూ ఉత్తీర్ణులు కాలేదు. ఈదన్న చెంచుగూడెంలో పది పాసైన మొదటి వాడిగా నిలిచాడు.

వైఎస్సార్‌సీపీలో భారీగా చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ కార్యకర్తలు

ఆత్మకూరు: మండలంలోని సిద్ధాపురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ నాయకులు శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామారావు, మాజీ సర్పంచ్ రమణ ఆధ్వర్యంలో సోమవారం ఆ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు యేసుబాబు, పల్లెం సురేష్‌బాబు, దాసు భాస్కర్, వెంకటేశ్వర్లు, రాజు, గంగాధర్, చిన్నవెంకటేశ్వర్లు, సంజీవ, గంగాధర్‌తో కలిపి 50 కుటుంబాలకు చెందిన సభ్యులు వైఎస్సార్‌సీపీలో చేరారు. శిల్పా భువనేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటువేసి ఎమ్మెల్యే అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి, ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలన్నారు. పట్టణ, మండలాధ్యక్షులు సయ్యద్‌మీర్, రాజమోహన్‌రెడ్డి, నాయకులు రవినాయక్ తెలిపారు.

ఎమ్మెల్యే శిల్పాను గెలిపించండి

ఆత్మకూరు: అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శిల్పా చక్రపాణిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని రెండో వార్డు కౌన్సిలర్ విజయ్, వైఎస్సార్‌సీపీ నాయకులు వరాల మాలిక్ కోరారు. పట్టణంలో సోమవారం 66వ బూత్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ వార్డు బూత్ అబ్జర్వర్ సుదర్శన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఊపందుకున్న ప్రచారం

వెలుగోడు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మండలంలో వైఎస్సార్‌సీపీ శ్రీశైలం నియోజకవర్గ అభ్యర్థి శిల్పా చక్రపాణి రెడ్డి, నంద్యాల ఎంపీ అభ్యర్థి పోచా బ్రహ్మానందరెడ్డి తరఫున ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని హోరెత్తించారు. సోమవారం పట్టణంలోని 101, 119, 116, తదితర బూత్ కన్వీనర్లు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మండల ఇన్‌చార్జ్ గుర్రెడ్డి రాఘవరెడ్డి, ఎంపీపీ లాలం రమేష్, సర్పంచ్ వేల్పుల జయపాల్, పట్టణ అధ్యక్షుడు ఇలియాస్ ఖాన్, నాయకులు పాల్గొన్నారు.